www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -73 గురువారం 12 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా..



- ☛తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను
- ☛తెలంగాణకు ప్రథమ శత్రువు కెసిఆర్ కుటుంబమే
- ☛తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి
- ☛హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- ☛మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్11ప్రజావినికిడి:** తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలం గాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండి పడ్డారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటా యింపుపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు.



## ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

- వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు
- అడ్లూరికి సంక్షేమం...శ్రీహరికి క్రీడలు, యువజనం

**హైదరాబాద్,జూన్11ప్రజావినికిడి:** తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయించారు. ఇటీవల ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖలుకేటాయించారు. సిఎం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న తరవాత ఈ కేటాయింపు జరిగింది. గడ్డం వివేక్‌కు కార్మిక,మైనింగ్ శాఖలు..

మిగతావి 2లో



## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

- ☛ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి
- ☛అధికార వర్గాల సమాచారం

**న్యూఢిల్లీ,జూన్11ప్రజావినికిడి:** :దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసు లు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా **మిగతాది 2లో...**



## కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం నిర్మాణం



- ☛వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- ☛త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- ☛ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- ☛50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
- ☛కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్

**హైదరాబాద్,జూన్11ప్రజావినికిడి:**క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోస్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది **మిగతాది 2లో...**

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

- ☛ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం
- ☛కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
- ☛ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి



**ములుగుజూన్11ప్రజావినికిడి:** గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు.**మిగతాది 2లో...**



## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

హైకోర్టును ఆశ్రయించిన నలుగురు అభ్యర్థులు

**హైదరాబాద్,జూన్11:**తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టును పలువురు ఆశ్రయించారు. ఈ మేరకు

మిగతావి 2లో

## కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

- ☛తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శినికుడు
- ☛ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- ☛కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- ☛విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేడు:కెటిఆర్



**హైదరాబాదజూన్11ప్రజావినికిడి:**కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు

మిగతావి 2లో

## పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

- ☛గద్వాలలో ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం దుర్మార్గం
- ☛అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు: శ్రీధర్ బాబు



**హైదరాబాద్,జూన్11ప్రజావినికిడి:** తెలంగాణలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా భారాస కుట్రలు చేస్తోందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరక్కుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచన అని మండి పడ్డారు. గద్వాలలో ఇథనాల్ కంపెనీని అడ్డుకోవడం వెనక బిఆర్ఎస్ ఉంద న్నారు. 2025-26 నాటికి పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలపా లని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో కేంద్రం నిర్ణయం మేరకే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటవుతోంది. భూములను పరిశ్రమ యాజమాన్యమే కొనుగోలు చేసింది. నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభమైతే యువతకు ఉద్యోగాలు వచ్చి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. భారాస మాత్రం రాజకీయ ఎజెండాతో ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకుంటోంది. గత ఓటమి నుంచి భారాస గుణపాఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని శ్రీధర్‌బాబు అన్నారు. ఇకపోతే ఏడాదిన్నరలో రాష్ట్రానికి రూ.3లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించాం. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం పొందుతున్నారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భారాస కలవరపడుతోంది. పరిశ్రమల ఏర్పాటు-కు ఆటంకాలు సృష్టిస్తూ భారాస నేతలు రైతులను రెచ్చగొడుతున్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఊరుకోదని మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా హెచ్చరించారు. యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తే వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## కెసిఆర్ నిబద్ధ రాజకీయ నేత: హరీష్ రావు

**హైదరాబాద్,జూన్11ప్రజావినికిడి:** తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ఇతరులు అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.

## తెలంగాణ టెట్ అర్హత పరీక్ష హాల్‌టిక్కెట్లు విడుదల

**హైదరాబాద్,జూన్11ప్రజావినికిడి:** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను పాఠశాల విద్యాశాఖ అధికారులు బుధవారం సాయంత్రం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచారు. అభ్యర్థులు జర్నల్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి హాల్‌టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నిర్ణీత తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయి. జూన్ 18, 19, 24 (మొదటి షిఫ్టు), 28, 29, 30 తేదీల్లో పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జూన్ 20, 23, 24 (రెండో షిఫ్టు), 27 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి 30 తేదీ వరకు -టె-ట్‌కు దరఖాస్తులు ఆహ్వానించగా 1.83లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392మంది దరఖాస్తు చేసుకోగా.. రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది వరకు ఉన్నట్లు- అధికారులు పేర్కొన్నారు.

## పసిడి పతకాలు పట్టిన అమ్మాయిలు

**హైదరాబాద్,జూన్11ప్రజావినికిడి:** :హైదరాబాద్ జేఎన్‌టీ-యూ కాన్వకేషన్‌లో ఇద్దరు విద్యార్థినులు బంగారు పతకాలు సాధించారు. సంగారెడ్డికి చెందిన నవ్య కంప్యూటర్ సైన్స్‌లో, మంచిర్యాలకు చెందిన సుప్రియ సివిల్ ఇంజినీరింగ్‌లో ప్రతిభ చూపి 8 పసిడి పతకాలను కైవసం చేసుకున్నారు. ఒకరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా.. మరొకరు ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగాలు సాధించారు. ఎంచుకున్న రంగాల్లో ముందుకు సాగుతామని ఈ యువ ఇంజినీర్స్ తెలిపారు.

## కారును ఢీకొన్న బస్సు

### - ముగ్గురు వ్యక్తుల మృతి

**హైదరాబాద్,జూన్11ప్రజావినికిడి:** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్ వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నాగార్జునసాగర్ రహదారిపై కారును బస్సు ఢీకొట్టిన ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను మహబూబ్‌నగర్‌కు చెందిన సాయితేజ, పవన్, రాఘవేంద్రగా గుర్తించారు. వీరంతా ఉద్యోగాలు చేస్తూ హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. మంగళవారం ఏడుగురు స్నేహితులు నాగార్జునసాగర్ పరిధిలోని వైజాగ్ కాలనీకి విహారానికి వెళ్లారు. అర్ధరాత్రి తిరుగు ప్రయాణంలో మాల్ వద్ద వీరి కారును బస్సు ఢీకొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

అలాగే వాకాటి శ్రీహరికి పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు, అడ్లూరు లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుందని సమాచారం. ఈ ఉత్తర్వులు జారీ చేసే ముందు సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల శాఖ కేటాయింపుపై వీరిద్దరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఒక్కో మంత్రికి రెండేసి శాఖలు చొప్పున కేటాయించాలనే ప్రతిపాదనను సీఎస్‌కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసినట్లు- సమాచారం. జూన్ 8వ తేదీ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ (చెన్నూరు), వాకాటి శ్రీహరి (మక్తల్), అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వారికి శాఖలు కేటాయించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రులకు శాఖ కేటాయింపుపై పార్టీ అధిష్టానంతో చర్చించారు. అలాగే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం మంగళవారం న్యూఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీ అగ్రనేతలతో ఉత్తమ్ సైతం చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం కొత్త మంత్రుల శాఖల కేటాయింపు అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్‌ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్ఎఫ్7 మరియు ఎక్స్‌ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)

115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ ఆనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపి-కై-న అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది. గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. బుధవారం విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపి-కై-న అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా.కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 12 జూన్ 2025

## అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న

# చైన్ మెన్ నాగయ్య..

- అక్రమ నిర్మాణాలను పెంచి పోషిస్తున్న చైన్ మెన్ నాగయ్య పై చర్యలు ఉండవా..
- నాగయ్య పై చర్యలు తీసుకోవడానికి జంకుతున్న డిప్యూటీ, జోనల్ కమిషనర్లు..
- నాగయ్య ఎక్కడ డ్యూటీ చేస్తే అక్కడ అవినీతి అక్రమాలు భారీగా జరగడం ఖాయం..
- మామూళ్ళు తీసుకోవడం అక్రమ నిర్మాణాలకు సహకరించడం చైన్ మెన్ ల డ్యూటీ ఇదేనా..?

ప్రజావినికిడి,(సికింద్రాబాద్): సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల కు చైన్ మెన్లు పూర్తిగా సహకరిస్తూ లంచాలు తీసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు మాత్రం అవినీతి చేయడంలో తగ్గేదే లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఇక చైన్ మెన్లు ప్రతి అక్రమ నిర్మాణం వెనుక వాళ్లకు కావలసింది తీసుకొని మౌనం వహిస్తున్నారని అధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలను చేయించడమే డ్యూటీ గా పెట్టుకోవడం వెనుక ఉన్నత అధికారుల వైఫల్యం కారణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించక ఏసీ గదులలో కూర్చుని కిందిస్థాయి అధికారులు సిబ్బంది అవినీతి అక్రమాలపై దృష్టి పెట్టకపోవడం ఫిర్యాదులు వచ్చిన వాళ్లపై చర్యలు తీసుకోకపోవడంతో జిహెచ్ఎంసి అంటేనే అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మార్చేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



### మెట్టుగూడ డివిజన్ లో నాగయ్య అవినీతి దందా..

మెట్టుగూడ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. చైన్ మెన్ నాగయ్య ఎక్కడ డ్యూటీ చేసిన అక్రమ నిర్మాణాల వద్ద భారీగా లంచాలు తీసుకొని అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోకుండా పేరు ఒక నోటీసు ఇచ్చి కాలక్షేపం చేస్తూ జిహెచ్ఎంసి ఆదాయానికి గండికోడుతూ కోట్ల రూపాయలు అక్రమాస్తులు సంపాదించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మెట్టుగూడ,అడ్డగుట్ట తార్నాక విజయపురి కాలనీలో ఎలాంటి సెట్ బ్యాక్ లు చేయకుండా రోడ్డుకు స్థలం వదలకుండా అక్రమ అంతస్తులతో భారీ నిర్మాణం చేశారని పక్కింటి నెంబర్ 12%-5-%86/2 అక్రమ నిర్మాణాలు చేసుకుంటూ అధికారులకు లంచాలు ఇచ్చి మేనేజ్ చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందు ఎలివేషన్ పూర్తిచేసి రంగులు వేసి తర్వాత భవనం లోపట పనులు చేసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులు,సిబ్బంది తెలపడం జరుగుతుందని స్థానికులు మండిపడుతున్నారు. తార్నాక విజయపురి కాలనీలో అక్రమ నిర్మాణాల జోరు పెరిగిందని ఒక్కొక్క అక్రమ నిర్మాణం వద్ద లక్షలలో వసూలు చేస్తున్నారని ఇక్కడ విధులు నిర్వహించే చైన్ మెన్ నాగయ్య అన్ని రకాలుగా దండుకొని ఫిర్యాదులను పట్టించుకోకుండా అధికారులకు కొంత సమర్పించి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసిన ఇన్చార్జి ఏసిపి బాల శ్రీనివాస్ ఉండడంతో అసలు చర్యలు తీసుకోవడం లేదని ఇదే అదనుగా సికింద్రాబాద్ సర్కిల్ లో ఉన్న చైన్ మెన్లు వసూళ్ల దందా చేస్తున్నారని ఒక్కొక్క చైన్ మెన్ కోట్లకు పడగలెత్తారని స్థానికులు మండిపడుతున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చైర్మన్ నాగయ్య చంద్రశేఖర్ (చందు) పూర్తిగా అవినీతి అక్రమాలు చేయడంలో నెంబర్ వన్ గా మారారని ఇక చైన్ మెన్ చందు అక్రమాలు అన్ని ఇన్ని కావు లంచాలు తీసుకోవడంలో సర్కిల్ పరిధిలో ఆయనను మించిన చైన్ మెన్ లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదుదారులకు రిపోర్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి అధికారులకు తీసుకున్న లంచాలలో వాటాలు ఇస్తూ చంద్రశేఖర్ అధికారులను సైతం లెక్కచేయకుండా తనకు నచ్చిన రీతిలో వసూలు దందా చేస్తారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అందుకోసమే డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావు,జోనల్ కమిషనర్ రవి కిరణ్ సైతం చెందూకు భయపడి ఆయనపై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చిన్నపాటి ఉద్యోగి కూడా డిసి,జెడ్ సి వంటి ఉన్నత అధికారులను లెక్కచేయడం లేదంటే అధికారుల మౌనం వెనుక ఆర్థిక లావాదేవీలే కారణమని స్థానికులు మండిపడుతున్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఉప్పల శ్రీనివాస్ గుప్త..



ప్రజావినికిడి,(నాగోల్): టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఉప్పల శ్రీనివాస్ గుప్త ని నియమిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రకటన జారీ చేసింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కు, అగ్ర నాయకులు శ్రీమతి సోనియా గాంధీ కి అదేవిధంగా రాహుల్ గాంధీ కి,జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ కు, తెలంగాణ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షీ నటరాజన్ కు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి అని ఆర్య వైశ్య బిడ్డగా నాకు అవకాశం కల్పించారు. అని ఉత్సాహం నింపారు అని తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు నాయకులను కలుపుకుంటూపోతాను అని ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.

## విద్యార్థులకు ఉచిత బస్ పాస్లు ఇవ్వాలి..



ప్రజావినికిడి, (ముషీరాబాద్): విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలోని 10 లక్షలకుపైగా పేద, మధ్య తరగతి, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్తుం టారని..ఈ చార్జీలు 20 శాతంపైగా పెంపు ద్వారా వారిపై పెనుభారం పడు తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ యాజమాన్యం నెలకు రూ.400 ఉన్న బస్ పాస్ చార్జీని రూ.600కు,3నెలల ప్యాకే జీని రూ.1200 నుంచి రూ.1800కు పెంచుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్కాలర్షిప్,ఫీజు రీయింబ ర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ.. ఇప్పుడు బస్పాస్ చార్జీల పెంపు సరికాదని పేర్కొన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా బస్ పాస్ చార్జీలను పెంచా మని ప్రభుత్వం అంటుందని, విద్యార్థుల స్కాలర్షిప్లనూ పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థులందరికీ ఉచిత బస్పా స్లు ఇవ్వాలని,పెంచిన బస్ పాస్ చార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల కోరికలు నెరవేరుస్తారా..? గద్దె దిగుతారా..?

### టీయూజేఏసీ నాయకుల డిమాండ్..



ప్రజావినికిడి, (అబిడ్స్): తెలంగాణ ఉద్యమకారుల కోరికలు నెరవేరుస్తారా, గద్దె దిగుతారాని టీయూజేఏసీ(తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ) నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాంపల్లి గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద నల్లచీర,బ్యాచ్ లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ముందుగా అమర వీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళర్పించారు. తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బాకారం లావణ్య, వైస్ చైర్మన్ అంజలి కుమారి,ఓగిరాల సుజిలు మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఉద్యమకారులను ఆదుకుంటామని వాగ్దానం చేశాడు. ఉద్యమకారులకు సొసైటీని ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చాడు,రెండు సంవత్సరాలు గడుస్తున్న ఉద్యమకారుల హామీని బుట్ట దాఖలు చేశాడు,ఢిల్లీ కాంగ్రెస్ కి భజన చేయడం తప్ప తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. మలి దశ అమరవీరుల త్యాగాలను ప్రభుత్వం వమ్ము చేస్తుంది, తెలంగాణ ఉద్యమకారులు కలలుగన్న రాష్ట్ర పాలన ఇది కాదు, 250 గజాల ఇంటి స్థలం,ఇంటికో ఉద్యోగం, ఉద్యమకారులకు హెల్త్ కార్డ్, కనీస గౌరవ వేతనం, బస్సు పాస్ లు ఇవ్వలేని చేతగాని ప్రభుత్వం దిగిపోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఆశయాన్ని నెరవేర్చే దాకా తమ పోరాటం ఆగదని,రాష్ట్ర వ్యాప్తంగా నిరసనను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈతెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక నిరసన కార్యక్రమంలో సంఘీభావంగా టియుజెఎసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి, జనరల్ సెక్రటరీ తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి,రాష్ట్ర నేతలు బత్తుల సోమయ్య, తుల్జారెడ్డి,జెసి క్రిస్టఫర్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

## 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం.

### ముఖ్య అతిథిగా హాజరైన అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మొంద్ర కొమురయ్య..



ప్రజావినికిడి,(కేశంపేట): మండల కేంద్రం లో మండల అధ్యక్షురాలు రొల్ల రాధిక ఆధ్వర్యంలో జరిగిన 11సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మొంద్ర కొమురయ్య హాజరు కావడం జరిగింది. మొంద్ర కొమురయ్య మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పేద ప్రజల పార్టీ అని నరేంద్ర మోడీ లాంటి ఒక గొప్ప నాయకుడు గత 11 సంవత్సరాల నుంచి భారతదేశాన్ని ఏ విధమైన అవినీతి లేకుండా పరిపాలిస్తూ అద్భుతమైనపాలన కొనసాగిస్తున్నారనిఅన్నారు .అదేవిధంగా ఈ నెలలో జూన్ 21న జరగబోయే యోగా డే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని జూన్ 23న శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా. తల్లికి వందనం. కార్యక్రమం లో భాగంగా ప్రతి బూతులో చెట్లు నాటే కార్యక్రమం చేయాలని మోడీ 11 సంవత్సరాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది.

మాజీ మండల అధ్యక్షులు,కార్యక్రమం మండల ఇన్చార్జి రొల్ల రఘురాం గౌడ్ మాట్లాడుతూ ప్రధాని మోడీ గారు 11 సంవత్సరాల భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తు దేశం యొక్క పేరు ప్రతిష్టలను నలు దిశల వ్యాప్తి చేశారు. పేద ప్రజలకు జన్ ధన్ అకౌంట్లు తెరిపించడం, డిజిటల్ బ్యాంకు లావాదేవీలను పెంచడం, ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక దేశంగా తీర్చిదిద్దడం, మహిళా సోదరీమణులకు ఉజ్వల పథకం కింద ఫ్రీ గ్యాస్ కనెక్షన్లు,కిసాన్ సామాన్ యోజన పథకం కింద రైతులకు ప్రతి సంవత్సరం 6000 రూపాయలు క్రమం తప్పకుండా చెల్లించడం,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, జాతీయ రహదారులు అలాగే రోడ్ల విషయంలో ప్రపంచంలోనే రెండవ స్థానంలో కొనసాగడం, సోలార్ ఎనర్జీ సిస్టం లో కూడా ముందంజలో ఉండడం,కరోనా కష్టకాలం నుండి ఉచితంగా రేషన్ బియ్యం ఇవ్వడం,ఇల్లు లేని నిరుపేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు కట్టించడం,ఇలా అనేక పథకాలను ప్రతి వ్యక్తికి చేరేలా చేసి ప్రజల మన్ననలు పొందిన భారతీయ జనతా పార్టీ చేసినటువంటి అభివృద్ధిని అన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు మోటే శ్రీనివాస్. జిల్లా కార్యవర్గ సభ్యులు లెంకపోతుల మధుసూదన్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు కంచుకోట నరసింహ, బండ్ల వెంకటేష్,చౌడం శ్రీనివాస్,కర్రేడ్ల నరేందర్ రెడ్డి,రొల్ల రమేష్,అనుమోని నరేష్,భూసమాని కృష్ణయ్య,రావుల శ్రీనివాస్,కుక్కల కుమార్,గోగీకర్ నర్సింగ్,మంగలి మహేష్,భక్త వత్సల, రావుల రాకేష్,కోళ్ళ విష్ణువాడాల శ్రీకాంత్ రెడ్డి,కౌకుంట్ల శేఖర్ రెడ్డి,రాఘవేందర్ రెడ్డి, సామయ్య, ఆకుల గోపాల్,శ్యామ శంకర్ రెడ్డి,దిద్దెలపోచాలు, కందూరు యాదగిరి, సురమోని పర్వతాలు, జంగా అజయ్, తదితరులు హాజరయ్యారు.

## పేదల ఆరోగ్యమే ప్రధానం..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,(షాద్ నగర్): పేదల ఆరోగ్యమే తమ ప్రభుత్వానికి ప్రధానమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం రాయికల్ గ్రామ నివాసులు బార్ధ శ్రీనివాస్ రెడ్డి పెద్దకొడుకు బార్ద రాజేందర్ రెడ్డి కూతురు ఆరోగ్య నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో వైద్యము నిమిత్తం నాలుగు లక్షల ఎల్ఓసి అందచేసిన షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్. ఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ ఎంపీటీసీ మామిడి పల్లి వెంకట రెడ్డి,మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్, యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్, శేఖర్ గౌడ్ అన్నారం రాములు యాదవ్ పాల్గొన్నారు.

## బీఆర్కే భవన్ కు చేరుకున్న కేసీఆర్..

### బీఆర్కే భవన్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..

### కేటీఆర్ తో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పార్టీ నాయకులు..

ప్రజావినికిడి,(షాద్ నగర్): కాళేశ్వరం కమిషన్ విచారణ లో భాగాంగ బీఆర్కే భవన్ కు మాజీ ముఖ్య మంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాళేశ్వరంపై కమిషన్ విచారణకు హాజరైన కేసీఆర్ కు సంఘీభావంగా బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కాళేశ్వరంపై కమిషన్ విచారణకు హాజరైన కేసీఆర్ కు సంఘీభావంగా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎంపిలు బీఆర్ఎస్ శ్రేణులతో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్కే భవన్ చేరుకున్నారు. కేటీఆర్ తో పాటు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి కూడా పాల్గొన్నారు.



# కేసీఆర్ ని కలిసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

**కేసీఆర్ ని బద్నామ్ చేయాలనే ప్రయత్నమే ఈ కాంగ్రెస్ కాళేశ్వరం కమిషన్..**

**ఈ ప్రభుత్వం కేసీఆర్ పట్ల వ్యవహారిస్తున్న తీరుని తెలంగాణ సమాజం గమనిస్తుంది..**

**సరైన సమయం కోసం ప్రజలు వేచి చూస్తున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** కాళేశ్వరం కమిషన్ విచారణ లో భాగంగా బీఆర్కే భవన్ కు హాజరైన మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి కేసీఆర్ ని కలిశారు.తెలంగాణ రాష్టాన్ని సాధించిపెట్టిన మీపట్ల రేవంత్ సర్కార్ కక్షపూరితంగా వ్యవహారిస్తున్న తీరును తెలంగాణ సమాజం మొత్తం గమనిస్తుందని,తెలంగాణ ప్రజలు సరైన సమయం కోసం వేచి చూస్తున్నారని ఆ సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాడనికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ తో కలిసిన సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టీకరణ..**

**చర్లఅంతి రెడ్డి గూడ, వీర్లపల్లి గ్రామంలో పండగ వాతావరణం..**



ప్రజావినికిడి,(నందిగామ):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ అందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదని ఊరి పేదలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు.బుధవారం నందిగామ మండలం చర్ల అంతిరెడ్డిగూడ, వీర్లపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ వేడుకల్లో ఎంపీడీవో సుమతి,ఎంపీఓ తేజ సింగ్,మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, హౌసింగ్ పిడి సిడి నాయక్,వీర్లపల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,రాములమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు,యూత్ కాంగ్రెస్ వెంకటచారి.మాజీ ఎంపిటీసీలు కొమ్ము కృష్ణ,చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, మాజీ ఎంపిటీసీ చంద్రశేఖర్,కావలి కృష్ణ,అన్వర్,సి.మల్లేష్, సీతారాం,ప్రభు, ప్రభాకర్,మంకాల శ్రీశైలం,గుండాల వేణుగోపాల్,ఆవులశివసట్టి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి,జి.నవీన్ గౌడ్,బుగ్గ నర్సింలు, బుగ్గ శ్రవణ్, సాములయ్య,ఈదులపల్లి సర్పంచ్ రాజు, సాలయ్య,గడ్డం జంగయ్య, చీకుర్తిదర్శన్,శేఖర్ రెడ్డి తదితరలన్నారు.

# నార్సింగి లో మున్సిపల్ కార్యవర్గ సమావేశం..



**ప్రజావినిగిడి, (రాజేంద్రనగర్):జూన్ 11**,భారతీయ జనత పార్టీ అధికారం లోకి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 11 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ కార్యవర్గ సమావేశం కోకపేట్ గ్రామంలో మెండే నాగేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు మెండే నాగేష్,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మినారాయణ,మాజీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు జి శివరాజ్,మాజీ అధ్యక్షులు బిక్షపతి, సాయి కిరణ్,కృష్ణ గౌడ్,చెన్నయ్య,అనిల్ కుమార్,అరవింద్, సురేందర్,జైపాల్ రెడ్డి, జైదీప్,గణేష్,తదితర నార్సింగి మున్సిపాలిటీ నాయకులు పాల్గొన్నారు.

# బొమ్మ మమేష్ కుమార్ గౌడ్ ని కలిసిన కోలన్ హన్మంత్ రెడ్డి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులకు తోడ్పడాలని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు గణేష్,ఎన్ఎంసి మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ అంజాద్ పాల్గొన్నారు.

# జన్మనిచ్చిన ఊరికి ఋణం తీర్చుకునే అవకాశం వచ్చింది..

**అభివృద్ధి చేసి చూపిస్తా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**వీర్లపల్లి గ్రామానికి వరాల జల్లు -హర్షం వ్యక్తం చేసిన వీర్లపల్లి గ్రామస్తులు..**





**ప్రజావినికిడి, (నందిగామ):** ఒకరు ఉన్నత చదువు చదివి ఉతిర్ణుడైతే ఎవరి బిడ్డ అని అంటారు అదే ఒకరు ఆ చదువుకే వన్నె తెచ్చి ప్రయోజకుడు అయి ఉన్నతస్థానం పొందితే ఏ ఊరు బిడ్డ అంటారు.అలా చిన్ననాటి నుండి కష్టపడి చదివి ప్రయోజకుడై వీర్లపల్లి గ్రామానికి సర్పంచ్ గా ప్రస్థానం మొదలుపెట్టి అంచాలంచాలుగా ఎదుగుతూ ఈ రోజు ఎమ్మెల్యే అయి ఊరి ముందుకు వచ్చాడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.ఆలా జన్మనిచ్చిన ఊరికి ఎదో చేయాలనే సంకల్పం తో ఇప్పుడు వీర్లపల్లి గ్రామం లో ఇండ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించారు.ఈ సందర్భంగా వీర్లపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు డీజే లతో గజమాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వీర్లపల్లి గ్రామం లో 39 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయినా సందర్భంగా అందులో ఈ రోజు 25 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామం లో జరిగిన బహిరంగ సభ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, జన్మనిచ్చిన ఊరికి ఋణం తీర్చుకునే అవకాశం వచ్చిందని తప్పకుండ వీర్లపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.మీరందరు నన్ను ఒక బిడ్డగా, తమ్ముడిగా,అన్నగా, ఆదరించి నాపై ప్రేమతో మీలో ఒకడిగా ఆదరించి అప్పుడు సర్పంచ్ గా,ఇప్పుడు ఎమ్మెల్యే గా నాకు గెలిపించి సహకరించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని తెలిపారు.గత పది సంవత్సరాలనుండి వీర్లపల్లి గ్రామం పై బిఆర్ఎస్ప్రభుత్వం చిన్నచూపు చూసిందని గ్రామానికి ఒక్క పనిని కూడా చేయలేదని అన్నారు.ఇప్పుడు మన ఊరికి డబల్ లైన్ రోడ్డు మంజూరు అయిందని పనులు త్వరగతిన నడుస్తున్నాయని తెలిపారు.ఇంకా ఎవ్వరు చింతించాల్సిన అవసరం లేదని గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా వీర్లపల్లి గ్రామస్తులు హర్శ్యం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,వీర్లపల్లి గ్రామ పెద్దలు,యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విచారణ పేరుతో వేధిస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరు

**కాలేశ్వరం కండ్ల ముందు కనిపిస్తున్న కండ్లు లేని కబోదుల్లాగా కాంగ్రెస్ వ్యవహారిస్తుంది..**

**కాలేశ్వరం ప్రాజెక్టుతో రైతులు సంతోషంగా ఉంటే కాంగ్రెస్ కు కడుపునొప్పి ఎందుకు..?**

**బీఆర్ఎస్ యువనాయకుడు వై. రవీందర్ యాదవ్ మండిపాటు..**

**హైదరాబాద్ బీఆర్కే భవన్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ షాద్ నగర్ బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన..**

**అధినేత కేసీఆర్ కు మద్దతుగా నినాదాలు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** విచారణ పేరుతో మాజీ సీఎం కేసీఆర్ ను వేధింపులకు గురిచేసిన, ఇబ్బందులు పెట్టిన తెలంగాణ ప్రజలు ఊరుకోరని,తగిన రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ విచారణలో భాగంగా బీఆర్కే భవన్ కు వచ్చిన అధినేత కేసిఆర్ కు మద్దతుగా షాద్ నగర్ నియోజకవర్గ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.అక్కడే ప్రభుత్వ పనితీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.కేసీఆర్ కు మద్దతుగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వై.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పాలన కొనసాగుతుందని, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, అనవసరంగా వేధింపులకు గురిచేస్తూ మాజీ ప్రజాప్రతినిధులను, అధికారులను తీవ్రంగా బెదిరిస్తుందని వాపోయారు.మన కండ్ల ముందు కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు ప్రాజెక్టు ఫలాలు కనిపిస్తున్న,కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కళ్ళు లేని కబోదుల వ్యవహరిస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.లక్ష కోట్ల స్కామ్ జరిగిందని,అర్థం లేని ఆరోపణలు చేస్తూ తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు.ప్రాజెక్టు నిర్మాణం అనంతరం ఎన్నడూ లేని విధంగా పంట సాగు జరిగిందని,రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయిన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం సైతం అంగీకరించిందని చెప్పారు.లక్షల ఎకరాలకు నీళ్ళని అందిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేయడానికి మానుకోవాలని సూచించారు.అధినేత కేసిఆర్ కు మద్దతుగా తెలంగాణ ప్రజలందరూ నిలుస్తారని,రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే అనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రహించాలని అన్నారు. కేసీఆర్ ను ఉద్దేశ్యపూర్వకంగా వేధిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మరో మారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# చింతకుంటపల్లి గ్రామం లో ప్రభుత్వ భూమి కబ్జా..

**డిప్యూటీ ఎమ్మార్వోకు వినతి పత్రం అందచేసిన గ్రామ యువకులు..**





**ప్రజావినికిడి, (కేశంపేట):కేశంపేట** మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామం లో 98 సర్వే నెంబర్ లో 3ఎకరాల ప్రభుత్వ భూమి (పలుగు) కొందరు వారి స్వార్థం స్వలాభం కోసం ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వారితో ఒప్పందం చేసుకొని దర్జాగా 10రోజుల క్రితం పెన్సింగ్ వేసి ఇవ్వడం జరిగింది, చుట్టు పక్కల రైతులను అడగగా ఇదంతా గ్రామానికి చెందిన నాయకుడు చేసాడని తెలిపారు, రైతు లు వారిని అడ్డుకోవడాని వెళ్తే వారిని నీ భూమి నా రికార్డు లో ఉంది మీరు ఈ విషయం లో జ్యోక్యం చేసుకుంటే మీకు ఆ భూమి చెయ్యము అని భయపెట్టారని రైతులు తెలిపారు.ఈ విషయం ఆలస్యంగా గ్రామస్తుల ద్రుష్టి కి వచ్చింది,అక్కడికి గ్రామ యువకులు వెళ్లి చూడగా పెన్సింగ్ వేసి ఉండడం తో యువకులు కేశంపేట ఎమ్మార్వో ద్రుష్టి కి తీసుకెళ్లారు,డిప్యూటీ ఎమ్మార్వో కు యువకులు ప్రభుత్వ భూమి కబ్జా కు గురైంది దయచేసి ఆ భూమిని కాపాడాలని వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని యువకులు డిప్యూటీ ఎమ్మార్వో గీత కు వినతి పత్రం అందచేశారు. అధికారుల ద్రుష్టికి తీసుకెళ్లిన వారు బిఆర్ఎస్ యువ నాయకులు పోచమోని రమేష్ యాదవ్,గ్రామ యువకులు పల్లెమోని నవీన్,వట్టెల నరేష్, పల్లెమోని వినోద్, మల్లేష్ యాదవ్, కుమ్మరి రాజు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం..

**సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీ. . - కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి..**

**కొందుర్గు మండలం తంగళ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందజేత..**

**పాల్గొన్న యువజన కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ గౌడ్,ఎక్స్ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్,ఎస్సీ సెల్ చైర్మన్ నరేందర్..**



**ప్రజావినికిడి,(కొందుర్గు):** మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి యువజన కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ గౌడ్, ఎక్స్ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్, ఎస్సీ సెల్ చైర్మన్ నరేందర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా ప్రభుత్వం శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ఆదేశానుసారం అందజేశామని తెలిపారు.మొదటి విడతలో ఇల్లు మంజూరు కాని వారికి తరువాత ఖచ్చితంగా మంజూరు అవుతుందని ఎవరు ఆందోళన చెందొద్దని తెలిపారు.గత ప్రభుత్వం పదేళ్లపాటు డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో కాలయాపన చేసిందని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన పార్టీలకు అతీతంగా సంవత్సరం లోపే డబుల్ బెడ్ రూమ్లు ఇల్లు ప్రక్రియ ప్రారంభించడం చాలా సంతోషమని దీనివలన పేదలకు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తద్వారా గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు వారం రోజులలోపు బేస్మెంట్ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వార్డు మెంబర్స్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏరువాక సాగాలి.. మంచిగా పంటలు పండాలి.

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు..**

**ఏరువాక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు.. జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, స్వగృహంలో పశువులకు పూజలు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఏరువాకతో తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచిగా పంటలు పండాలని రైతుల కష్టాలు తీరాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని వేద పండితులతో కలిసి పశువులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తన స్వగృహంలో పాడిపశువులకు కూడా పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,రెండు తెలుగు రాష్ట్రాల్లో వ్యవసాయం సుభిక్షంగా సాగాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో వ్యవసాయం చేయడానికి ముందుకు వచ్చే వారి సంఖ్య నానాటికి తగ్గిపోతుందని మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆవేదన చెందారు.సమాజంలో వ్యవసాయం చేసే వారికి ప్రోత్సాహం కరువైతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పోలిస్తే తెలంగాణలో భూముల క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయని వ్యవసాయం చేసే కన్నా రియల్ ఎస్టేట్ నిన్న అన్నట్లుగా ఎందరో ప్రవర్తిస్తున్నారని ఇది భవిష్యత్తు తరాలకు ప్రమాదగంటికలు మోగించడమేనని అన్నారు.భవిష్యత్తు తరాలకు వ్యవసాయ భూమి లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికే 40 శాతం భూమి రియల్ ఎస్టేట్ చేతుల్లోకి వెళ్లిపోయిందని ఉన్న 60% భూముల్లో అడవులు జలవనరులు కొండలు గుట్టలు మిగిలాయని అవి కూడా నాశనం అయ్యే విధంగా తెలంగాణలో ఎక్కువగా రియల్ వ్యాపారం జరుగుతుందని ఆందోళన చెందారు. వ్యవసాయానికి తక్కువ ప్రాధాన్యత రియల్ ఎస్టేట్ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వల్లనే ఇలాంటి సంక్షోభ పరిస్థితి ఎదుర్కొంటున్నామని అన్నారు.కష్టపడి పని చేసే రైతులకు ప్రోత్సాహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సాయిశ్వర్ రెడ్డి పలబట్ల బాలరాజు మాజీ కౌన్సిలర్ బచ్చలి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు అన్ని రంగాలలో రాణించాలి..

## బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ..

**బీసీలు తమ హక్కుల సాధన కొరకు ఏకం కావలసిన సమయం ఆసన్నమైంది రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్..**

**షాబాద్ మండలంలో బీసీ సేన మండల కమిటీల ఏకగ్రీవ ఎన్నికఎన్నిక..**

**మండల అధ్యక్షులుగా కమ్మరి యాదగిరి చారి ఉపాధ్యక్షులుగా మున్నూరు గోపాల్ యువజన కమిటీ అధ్యక్షులుగా బండ అజయ్ కుమార్ లకు నియామక పత్రాలు అందజేసిన జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్..**





**ప్రజావినికిడి,(రంగారెడ్డి):** జిల్లాలోని షాబాద్ మండలం బీసీ సేన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సేన అధ్యక్షులు బర్క కృష్ణన్న జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులుకత్తి చంద్రశేఖర అప్ప మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ రిటైర్డ్ టీచర్ స్వామి శ్రీశైలం మాజీ సర్పంచ్ లింగం రాజు మహేందర్ మల్లేష్ వివిధ గ్రామాల అధ్యక్షులు మాజీ సర్పంచులు తెలంగాణ ఉద్యమకారులు గ్రామాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీలకు గత 30 సంవత్సరాల నుంచి ఆర్ కృష్ణ అన్న చేసిన సేవలను కొనియాడారు బీసీలకు అండగా ఉండి విద్యార్థులకు సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేసిన ఘనత ఆర్ కృష్ణ అన్నకి దక్కిందని అన్నారు హాస్టల్లో చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించి వారు దేశ విదేశాల్లో ఈరోజు ఉన్నారంటే అది ఆర్ కృష్ణ అన్న బీసీలకు సాధించి పెట్టిన ఘనత అన్నారు మనం కూడా బీసీలను అన్ని రంగాలలో ఏకతాటి పైకి తీసుకొచ్చి రాజ్యాధికారం సాధించే విధంగా బీసీ సేన కృషి చేస్తుందని అన్నారు.



## నూతన ఎ.ఎమ్.ఎస్ హై స్కూల్ ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..



**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం125 డివిజన్ గాజులరామారం పరిధిలో పీపీ నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ రషీద్ కుమారుడు సయ్యద్ ఇమ్రాన్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎ.ఎమ్.ఎస్ హై స్కూల్ ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మ రెడ్డి,జై రామ్,శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయ చైర్మన్ నరేందర్ రెడ్డి,డైరెక్టర్ బుచ్చి రెడ్డి,డివిజన్ అధ్యక్షులు ఎం.డి లాయక్,గణేష్ గఫ్ఫార్, అజయ్,అమీర్ అలీ పాల్గొన్నారు.

## మదన్ నాయి నీ ఘనంగా సన్మానించిన నాయి బ్రాహ్మణులు..




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో బుధవారం పంబీ శ్రీనివాస్ నాయి నాయి బ్రాహ్మణుల సమస్యలను వివరించి మదన్ నాయి కి పలు సమస్యలపై వివరించారు.ఈ సందర్భంగా మదన్ నాయి మాట్లాడుతూ, యావత్ తెలంగాణ నాయి బ్రాహ్మణ లు సన్మానించడం జరిగింది.నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం ప్రత్యేక జీవో వచ్చేంతవరకు మదన్ నాయి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రత్యేక జీవో తెస్తానే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంబి శ్రీనివాస్,రఘు నాయి, మహేందర్ నాయి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ దళపతికి మద్దతుగా కుత్బుల్లాపూర్ నుంచి భారీగా తరలిన బిఆర్ఎస్ సైన్యం..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమీషన్ విచారణకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవనున్న నేపథ్యంలో గులాబీ దళపతి మద్దతుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో బిఆర్కే భవన్ కు తరలివెళ్లగా, న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బిఆర్కే భవన్ వరకు భారీ సంఖ్యలో ఎమ్మెల్యేలు,ఎంపీలు, నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కు చెందిన పలువురు కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య రక్ష.. ముఖ్యమంత్రి సహాయనిధి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పంచశీల కాలనీ ప్రాంతానికి చెందిన మధుస్మిత జెన (25) కేరాఫ్ జెన సురేంద్ర కుమార్ ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు మధుస్మిత జెన కు 1.40 లక్షల రూపాయలను మంజూరు చేయించగా చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు కార్పొరేటర్ విజయశేఖర్ గౌడ్ చేతులమీదుగా బాధిత కుటుంబసభ్యులకు ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పేదల ఆరోగ్య రక్ష సీఎం సహాయనిధి అని, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని వినియోగించుకోవాలన్నారు.

# నేతాజీ నగర్ వెళ్లే రోడ్డు దారిలో డ్రైనేజీ సమస్యలు..

**డ్రైనేజ్ సమస్య చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి..**





**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జూన్ 11,** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలాదేవ్ పల్లి పరిధిలోని బుద్వేల్ స్టేషన్ వెనకాల నేతాజీ నగర్ వెళ్లే రోడ్డు దారి పూర్తిగా డ్రైనేజీ నీరు రోడ్డుపై పొంగిపొర్లుతున్న సమాచారం తెలుసుకొని వెంటనే రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి అదేవిధంగా హెచ్ఎం డబుల్ఎస్ వాటర్ బోర్డు అధికారులతో కలిసి సమస్యని పర్యవేక్షిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమస్య మీ కంటికి కనబడతలేద అని అధికారులు నిలదీస్తూ పై అధికారుల సూచనలు లేదా మాకు వివరించే బాధ్యత మీకు లేదా అని మురుగు నీటితో పాటు వర్షం పడడంతో రోడ్లపై పారుతూ ఉంది ప్రజలు రాకపోతే పోకలకు ఇబ్బంది కలుగుతూ ప్రజలు రోగాల పాడిన పడితే ఎవరు బాధ్యత వ్యవహరిస్తారని అని అధికారులను నిలదీస్తూ సమస్య చిన్నదిగా ఉన్నప్పుడు సరైన పరిష్కారం చేస్తే ఇంత పెద్ద సమస్యగా మారేది కాదని ఇప్పటికైనా ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని వెంటనే ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా ముందుగా డ్రైనేజ్ శుభ్రపరిచే విధంగా అత్యవసర పనులు ప్రారంభించాలని అనంతరం పూర్తి సమస్య తీరిఅంత వరకు ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.మీరు నిర్లక్ష్యం వల్లే ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని కానీ కోల్పోతున్నారని వ్యక్తం చేస్తూ త్వరగా పని ప్రారంభించాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్ సీనియర్ నాయకులు వార్డ్ నెంబర్ శ్రీకాంత్ రెడ్డి, జగన్, పురుషోత్తం రెడ్డి,మన్మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి,తలారి చిన్న బాలకృష్ణ, రాంబాబు,రాజు, వెంకటరమణ,సురేష్, పరమేష్,అనంతం అంజి రెడ్డి,శంకర్ రెడ్డి నరసింహమూర్తి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ వాటర్ బోర్డ్ అధికారులు ప్రసాద్, వినయ్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చంద్రుడి మీద మచ్చ చూపించే ప్రయత్నం..

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి మద్దతు తెలిపిన రాజేంద్రనగర్ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి..



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):**తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మన బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేకర్ రావు (కెసిఆర్)కాళేశ్వరం కమిషన్ పి.సి.ఘోష్ ఎదుట విచారణకు హాజరు అవ్వడానికి బి ఆర్ కె భవన్ వస్తున్నందున రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాలతో రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ నుండి అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న తరలి వెళ్లడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి మానస పుత్రిక అయిన కాళేశ్వరం ప్రాజెక్టు ఆయన పేద రైతులకోసం అహర్నిశలు శ్రమించి అతి తక్కువ కాలములో ఇలాంటి పెద్ద ప్రాజెక్ట్ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తెచ్చిన ఏకైక ప్రజల ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ నేషనల్ మీడియా సైతం కొనియాడిన నిజాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం చంద్రుడి మీద మచ్చ చూపించే ప్రయత్నం చేస్తుంది దానిని బద్ధలు కొట్టుకొని నిజాలను నిర్భయంగా కమిషన్ కు పూర్తి వివరాలను వివరించడానికి ధైర్యంగా వచ్చిన కెసిఆర్ కి స్వాగతం పలకడం మా పూర్వజన్మ సుకృతంగా మేము భావిస్తున్నాము అని అధ్యక్షులు వెంకటేష్ వివరించారు. ఈ కారిక్రమానికి పెద్ద ఎత్తున్న పాల్గొన్న సుభాష్ రెడ్డి,రమేష్ ముదిరాజ్,రాము యాదవ్,సోమ శ్రీనివాస్,రఘు యాదవ్,మైసిరెడ్డి, ఎడ్లకాడి సూర్యం, గుమ్మడి కుమార్,జి. రాజు జగదీష్ ప్రవీణ్ భగవాన్ దాస్,దుర్గేష్, భూదేవి సరితా మహేష్,అశోక్,సునీల్ భాస్కర్,కార్తీక్ కిషోర్ ఎడ్లకాడి చంద్రశేకర్,బర్ల సుమన్,జనార్దన్,అరుణ్,సురేష్,మల్లేష్, రమేష్,రిషి రినార్డ్, మహమూద్,విజయ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం..

## శంషాబాద్ మండల విద్యా శాఖాధికారి లక్ష్మణ్ నాయక్..



**ప్రజానికిడి, (శంషాబాద్):**జూన్ 12 న పాఠశాలలు ప్రారంభం నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం పాఠశాలల్లో ఉండే విధంగా,ఈ ఏడాది మెరుగైన ఫలితాలు, సౌకర్యాలు,నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని మండల విద్యా శాఖాధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు.ఇప్పటికే పాఠశాలల్లో పరిశుభ్రంగా ఉండే విధంగా చక్కని వాతావరణం ఉండేలా, విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా ఫర్నిచర్, సదుపాయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలని చేర్పించేందుకు మే నెల నుండే ప్రతి శుక్రవారం నుండే గ్రామాల్లో ప్రచారం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ప్రజలు ఉన్న ప్రాంతాల్లోకి వెళ్లి పాఠశాలల్లో చేర్పించాలని కోరడం జరిగిందని,జూన్ 6 తేదీ నుంచి ప్రభుత్వ బడుల్లో పిల్లలని చేర్పించేందుకు ఇంటి ఇంటికి వెళ్లి పాఠశాలల్లో చేర్పించి కార్యాచరణ అనుగుణంగా ఉపాధ్యాయులను సంసిద్ధం చెయ్యడం జరిగిందని అన్నారు. వీటితో పాటు అంగన్వాడీ లో చదివిన పిల్లలు అందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించే ప్రక్రియ జరుగుతుందన్నారు.ప్రభుత్వం విద్యార్థులకు అందించే సౌకర్యాలు, జరుగుతున్న విద్యా బోధన గురించి వివరించి గత ఏడాది కంటే ఎక్కువ మంది చేరే విధంగా కృషి చేస్తున్నాము అని అన్నారు.అన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని,ఈ ఏడాది విద్యా ప్రమాణాలు మెరుగుదలతో పాటు,మెరుగైన ఫలితాలు సాధన కోసం విద్యా సంవత్సరం ఆరంభం నుంచే సబ్జెక్ట్ టీచర్ లకు బాధ్యత అప్పగించడం జరిగిందన్నారు.పదో తరగతిలో కూడా గత ఏడాది కంటే మెరుగ్గా ఫలితాలు ఉండే విధంగా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందన్నారు. 2025..2026 నూతన విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించడం,నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయం విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే కృషి చేయడం జరుగుతుందన్నారు. అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులను సంసిద్ధం చేయడం జరుగుతుందన్నారు. అన్ని విభాగాల్లో విద్యార్థులను మెరుగ్గా తయారు చేయడం లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు.ఇప్పటికే అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు,వర్క్ బుక్కులు , నోటుబుక్కులు, యూనిఫాంలు సంబంధిత పాఠశాలలకు చేరాయని తెలిపారు. శంషాబాద్ మండలం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ నూతన విద్యా సంవత్సరం ఆరంభ వేడుకలు నిర్వహించాలని,తల్లి తండ్రుల సమావేశం నిర్వహించాలని,వారి సమక్షంలో ప్రభుత్వం కల్పించే సదుపాయాలను, ఉచిత పాఠ్య పుస్తకాలు,వర్క్ బుక్కులు విద్యార్థులకు అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి మాస పౌర్ణమి రోజు సత్యనారాయణ వ్రతం..

## సిఎస్ కె ఆలయ కమిటీ ప్రకటన..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మున్సిపాలిటీలోని పదవ వార్డులో గల సీఎస్కే గ్రీన్ విల్లాస్ లో మాస పౌర్ణమి సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక ఆలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు సోమశేఖర్,ప్రధాన కార్యదర్శి అరటి యాదయ్య, కోశాధికారి సందీప్ గౌడ్ సంయుక్తంగా మాట్లాడుతూ,ఈ పవిత్ర కార్యక్రమాన్ని ప్రతి మాసం పౌర్ణమి నాడు సాయంకాలం భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నాము. కాలనీ వాసులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవ్వాలి. ఆలయ అభివృద్ధి కోసం అందరూ తమవంతుగా సహకరించాలి.అని తెలియజేశారు.వట పౌర్ణమి సందర్భంగా శ్రీ సత్యనారాయణ వ్రతం ఘనంగా నిర్వహణ సీఎస్కే కాలనీలో భక్తుల సమాగమం ఈ రోజు వట పౌర్ణమి మరియు శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని, సీఎస్కే కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక పంచాయతన క్షేత్రంలో భక్తిపూర్వకంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా నిర్వహించబడింది.ఈ వ్రతాన్ని కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రసన్న కుమార్,వారి ధర్మపత్ని హరిత తో కలిసి భక్తిశ్రద్ధలతో ఆచరించారు.వ్రత కథను శ్రద్ధగా వినడమే కాకుండా,పూజా కార్యక్రమాలను నిబద్ధతతో నిర్వర్తించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య,అధ్యక్షులు బంటారం మహేష్ గౌడ్,కోశాధికారి బాలకృష్ణ,ఉపాధ్యక్షులు పోలేపల్లి రమేష్ గౌడ్,అరుణ,సెక్రటరీ దత్తు ముఖ్య సలహాదారులు డాక్టర్ శివనంద్,దీడ్డి గోపాల్ నారాయణ,నాగిళ్ళ కుమార్,నాగిళ్ళ ప్రభాకర్,హరిభూషన్ పటేల్, సత్యనారాయణ రెడ్డి ఇతర కమిటీ సభ్యులు,మహిళా సభ్యులు అలాగే కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా ఈ కార్యక్రమం విశిష్టంగా నిలిచింది.ఈ ఆధ్యాత్మిక సందర్భంలో తీర్థ ప్రసాద వితరణ జరగడం



విశేషంగా నిలిచింది.భక్తుల సమూహం స్వామి కృపను అందుకొని ఆనందంగా పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# బిఆర్ కె భవన్ కు బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు..

## కాళేశ్వరంతో రైతుల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ పై కాంగ్రెస్ కుట్రలు..

## కుట్రలన్నీ పటాపంచలు చేసేందుకు కమిషన్ ముందు హాజరైన కేసీఆర్..

**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్11,** బీఆర్ఎస్ పార్టీ అధినేతకి మద్దతుగా శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బీఆర్ కె భవన్ వద్దకు ముఖ్య అతిథులు గా బయలుదేరిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్,శంషాబాద్ మునిసిపాలిటీ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రైతులు కార్యకర్తలు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు వేలాది మంది రైతులు ఇతరులు పాల్గొని మద్దతు పలకడం జరిగింది.



# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత

# ఆందోళనలో తల్లిదండ్రులు



హైదరాబాద్:**జూన్11ప్రజావినికిడి:**
జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు ప్రారంభమవుతాయి.ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే ఫీజుల వసూల్లు, పుస్తకాల కొనుగోళ్లు పూర్తయ్యాయి. డ్రెస్సులు, షూస్ వంటి కొనుగోళ్లు కూడా ముందే కానిచ్చేశారు. ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పంపే తల్లిదండ్రులు ఇప్పటికే పిల్లలకు బడ్జెట్ కేటాయించుకోవాల్సి వచ్చింది. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రుల జేబులకు చిల్లుపడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకోవడం కూడా పూర్తయ్యింది. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పేద, మధ్య తరగతి కుటుంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్ స్కూల్ అనేది వేళ్లానుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టేక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉ న్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణుల్లు ఉపాధి పనులకు వెళ్లినా కొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ. 250 వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీ ఫ్‌నకు సంబంధించి ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు అంచనా వేయలేని స్థితి ఏర్పడడంతో పేద, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన నెలకొంది.



# సైర ప్లే స్కూల్ ఘనంగా ప్రారంభోత్సవం..

**ప్రజావినికిడి,(నాగోల్):**బుధవారం రోజు నాగోల్ బండ్ల గూడ రోడ్ లో సైర ప్లే స్కూల్ ప్రారంభోత్సవం చేశారు.ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయనిర్మల, అడ్మినిస్ట్రేషన్ వసంత,ఉపాధ్యాయురాలు ప్రియాంక,సంగీత,డాన్స్ మాస్టర్ బాబి,సంగీత విద్వాంసులుడాక్టర్ బాలసుబ్రమణ్యం శర్మ,కూచిపూడి మాస్టర్ సూర్య ప్రకాష్ ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కూటమి సర్కార్ ఏడాది పాలన

### ఏడాది పాలనపై నేడు బాబు సందేశం

అమరావతి,**జూన్11ప్రజావినికిడి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సర్కార్ ఏర్పాటై నేటికి ఏడాది పూర్తి అవుతుంది. స్వపరిపాలన - స్వర్ణాంధ్ర ప్రదేశ్ పేరుతో అమరావతిలో రాష్ట్ర స్థాయి సభ ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి. అమరావతిలో నేటి సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగాలు చేయనున్నారు. మరోవైపు, సభ జరిగే ప్రాంతంలో రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం పూర్తిగా తడిసి పోయింది. దీంతో వేదిక మార్చాలా.. సచివాలయం వెనక ప్రాంతంలోనే సభా ఏర్పాట్లు- చేయ్యాలా అనే ఆలోచనలో అధికారులు ఉన్నారు.ఏపీ సచివాలయం వెనక సభ ఏర్పాట్లు- చేస్తున్నారు అధికారులు.. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరుకానున్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తప్పకుండా హాజరు కావాలని రాష్ట్ర సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

# మళ్లీ పెరిగిన పుత్తడి ధరలు



న్యూఢిల్లీ,**జూన్11ప్రజావినికిడి:**వరుసగా మూడు రోజుల పాటు తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు బుధవారం తిరిగి భారీగా పెరిగాయి. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న ఆందోళలతో పాటు- ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రపంచ వాణిజ్య పరిస్థితులు బంగారం, వెండి వంటి లోహాల ధరలపై భారీగా ప్రభావితం చేస్తోంది. ఈ నేపథ్యంలో నేడు హైదరాబాద్ లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ. 820 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 98,400 వద్ద ట్రేడ్ అవుతుంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.750 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 90,200గా, 18 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ.610 పెరిగి రూ. 73,190 వద్ద ట్రేడ్ అవుతుంది. ఇది ఇలా ఉండగా బంగారం ధరలు భారీగా పెరిగిన వెండి ధరలలో మాత్రం ఎటువంటి మార్పు లేకపోవడం సంతోషకరమైన విషయం. హైదరాబాద్ లో కేజీ వెండి ధర నిన్నటి ధరలో ఎటు-వంటి తేడా లేకుండా రూ. 1,19,000 వద్ద ట్రేడ్ అవుతోంది.

# జగన్ పర్యటనపై మహిళల నిరసన

### మహిళలపై చెప్పులు ,రాళ్లు విసిరిన వైకాపా కార్యకర్తలు

ఒంగోలు,**జూన్11ప్రజావినికిడి:**ప్రకాశం జిల్లా పొదిలిలో మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా మహిళలు నిరసనకు దిగారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు జగన్ కార్యక్రమాన్ని అడ్డుకునే యత్నం చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కొంతమంది మహిళలతో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. పోలీసులు రంగప్రవేశం చేసి వైకాపా కార్యకర్తలను చెదరగొట్టారు. పొదిలిలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించేందుకు జగన్ వస్తుండటంతో రథం రోడ్డులోని పీఎస్ఆర్ కాలనీ సమీపంలో నల్లబెలూన్లు, ప్లకార్డులతో మహిళలు ఆందోళన చేపట్టారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానల్లో, వైకాపా నేతలు చేసిన అసభ్య వ్యాఖ్యలను జగన్ ఖండించక పోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణ చెప్పాకే ఆయన పొదిలిలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. 'షేమ్..షేమ్ జగన్', 'భారతిరెడ్డి మౌనం వీడాలి' తదితర నినాదాలు చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లదాడి చేశారు.

# అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

### నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు

### గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు



హైదరాబాద్,**జూన్11ప్రజావినికిడి:**ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ.10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు మైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది. ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

# రైతులలకు అండగా కూటమి సర్కార్

### ఏరువాక సందర్భంగా నాగలి పట్టిన అనిత



అనకాపల్లి,**జూన్11ప్రజావినికిడి:**
ౖరెతు దేశానికి వెన్నుముక.. రైతులకు ఎన్డీయే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది.. టెక్నాలజీకి అనుగుణంగా ఆధునీకరణ పరికరాలు కూడా రైతులకు అందజేస్తున్నామని హోంమంత్రి అనిత వెల్లడించారు. జిల్లాలోని పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్.రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏరువాక కార్యక్రమంలో భాగంగా భూమి పూజ చేసింది. కాడెడ్లతో నాగలి పట్టుకొని మంత్రి అనిత పొలం దున్నారు.. అలాగే, రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణి చేసింది. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 80 శాతం రాయితీపై డ్రోన్ ప్రారంభించింది. ఇక, హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. నేడు డ్రోన్లు ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారు.. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు ఇస్తున్నాం.. పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతున్నాను అని మంత్రి అనిత చెప్పుకొచ్చారు. నేడు డ్రోన్లను ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు ఇస్తున్నామని ప్రకటించారు. పాడిపంటలతో ఏపీ సుభిక్షంగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత కోరుకున్నారు

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు

### గిట్టుబాటు ధరలు లేక రైతన్నల ఆందోళన

### మా హయాంలో రైతులకు స్వర్ణయుగం

### రైతన్నలకు రైతుభరోసా ఇచ్చి ఆదుకున్నాం

### పొదిలిలో పొగాకు రైతలను పరామర్శించిన జగన్

### కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ఆగ్రహం



ఒంగోలు,**జూన్11ప్రజావినికిడి:**
రాష్ట్రంలో ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేక రైతులను ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.. కొండపి, పర్చూరులో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.. రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం.. ఏ రైతు చూసినా తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రకాశం జిల్లాలోని పొదిలిలోని పొగాకు బోర్డు దగ్గరకు వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. పొగాకు రైతులను పరామర్శించి వారితో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. రైతులను అడిగి పొగాకు కొనుగోలు రేట్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మాట్లాడుతూ.. ఇక, వరి, మిర్చి, పొగా పంట చూసినా గిట్టుబాటు ధర లేదు అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది వైసీపీ పాలనలో రైతులకు గిట్టుబాటు- ధరలు ఇచ్చాం.. పంట వేసే సమయంలోనే రైతన్నలకు రైతు భరోసా అందించాం అని సూచించారు. గత ఏడాది
రైతు భరోసా కింద ఇస్తున్న సొమ్ము ఆగిపోయింది.. మోడీ ఇచ్చే ఆరు వేలు కాక.. మరో 20 వేలు ఇస్తామని చెప్పారు.. జూన్ వచ్చినా ఇంత వరకు రైతులకు పెట్టు-బడి సాయం అందలేదని ఆరోపించారు. ఇక, మేము అధికారంలో ఉన్నప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ అందించే వాళ్ళం..ఆర్బీకేలతో ఉచిత పంటల బీమా అందించాం.. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చింది.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని జగన్ ఆరోపణలు చేశారు. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని వైఎస్ జగన్ తెలిపారు. ప్రతీ రైతుకు ఎకరాకు అదనంగా 10 వేలు ఇచ్చే వాళ్ళం.. మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేసి రైతులను ఆదుకున్నాం.. కేంద్రం ప్రకటించిన పంట్కే కాకుండా పలు పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించాం.. ఏ పంటకైన గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంటే ప్రభుత్వం పట్టించుకుని కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది.. పొగాకు పంటకు గత ఏడాది కేజీ 360 రూపాయలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నాం.. కానీ, ప్రస్తుత ప్రభుత్వం పొగా రైతులను పట్టించుకుందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేడాది రైతు భరోసా రూ.20 ఎగ్గొట్టారు. మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతీ రైతుకు అదనంగా రూ.10 వేలు ఇచ్చేవాళ్లం. పారదర్శకంగా ఉచిత బీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నెముకగా ఆర్బీకేలు నిలిచాయి. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం. మార్కెట్‌లో పోటీ- పెరిగి రైతుకు గిట్టు-బాటు- ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా.. రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంట-కై-నా గిట్టు-బాటు- ధర లేకుంటే ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదెకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది. మా హయాంలో రైతులకు సువర్ణ యుగం. ఏ రకంగానూ రైతును నష్టపోనివ్వలేదని జగన్ అన్నారు. కూటమి వచ్చాక ఉచిత బీమా ఎత్తేశారు. దళారీలు లేకుండా ఇప్పుడు పంట కొనే పరిస్థితి లేదు. ఈ క్రాప్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి వచ్చాక ఇన్‌పుట్



సబ్సీడీని గాలికొదిలేశారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో నష్టపోతున్నారు. 2023-24లో కేజీ పొగాకు రూ.366కి అమ్ముడుపోయేది. ఇప్పుడు రూ.240 కూడా అమ్ముడుపోవడం లేదు. క్వింటా పొగాకు రూ.24 వేలు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడు. 220 మిలియన్ టన్నులు ప్రొక్యూర్ చేయాల్సి ఉంటే.. కేవలం 40 మిలియన్ టన్నులే ప్రొక్యూర్ చేశారు. హైగ్రేడ్ పొగాకుకు కూడా ఈరోజు గిట్టు-బాటు- ధర దక్కడం లేదు. పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు రూ.80వేలు నష్టపోతున్నాడు. చంద్రబాబు సీఎం కావడం రైతులకు శాపం. మా హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాం. మార్క్‌ఫెడ్ రావడంతో మార్కెట్‌లో పోటీ- పెరిగింది. మీరెందుకు ఆ పని చేయలేదు?. అసలు ప్రభుత్వం ఎందుకు మార్క్‌ఫెడ్ వేలంలో పాల్గొనలేదు. బాబు, దళారుల మధ్య సంబంధాలతో రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయం దండగ అనే రీతిలో చంద్రబాబు పాలన కొనసాగుతోంది. పొగాకు వేసుకోమని చెప్పి రైతులను నట్టేట ముంచుతున్నారు. రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం జగన్ హెచ్చరికలు జారీ చేశారు. జగన్ వెంట చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,వైవి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

# బడిగంటలు మోగే వేళ,, సమస్యల గుదిబండ !

**జూన్11ప్రజావినికిడి:**

నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. పాతవాసనలే ఇంకా గుప్పుమంటున్నాయి. అనేక సమస్యలు ఉన్నా కనీస సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పంపిణీల మీదున్న శ్రద్ధ..పాఠశాలలను బాగుచేసే విషయంలో మాత్రం కానరావడం లేదు. ఈ క్రమంలో గతేడాదికి నేటికి ఏమైనా మార్పులు గోచరించాయా లేదా అన్నది స్కూళ్లకు వెళ్లే టీచర్లను, పిల్లలను అడిగితేనే తెలుస్తుంది. అయితే పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ధ కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పద్దాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతున్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తము ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ధ పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు. 12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే కార్పోరేట్ స్కూళ్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే



చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, ఆచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయి లో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్ధితో పని చేయాలి. పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు.

కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ది లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయో ద్యమంగా సాగాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా.. వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు. విద్యారంగానికి పూర్వ వైభవం కూడా వస్తుంది.

# బన్నీ కథతో..ఎన్టీఆర్ సినిమా

## రూట్ మార్చిన దర్శకుడు త్రివిక్రమ్



ప్రస్తుతం గత కొన్నిరోజులుగా త్రివిక్రమ్ తరువాతి ప్రాజెక్ట్స్ గురించే చర్చ నడుస్తోంది. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్,. త్రివిక్రమ్‌తో ఒక సినిమా చేయాల్సి ఉంది. డైనమిక్ ద్యూ అనే పేరుతో బన్నీ - త్రివిక్రమ్ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు కూడా. ఇక పుష్ప 2 తరువాత.. బన్నీ, అట్లీ సినిమాను ఓకే చేయడంతో పాటు పట్టాలు కూడా ఎక్కించేశాడు. అట్లీ- సినిమా అవ్వడానికి దాదాపు ఏడాది పడుతుంది. ఈలోపు గురూజీ.. ఎప్పటినుంచో వెంకటేష్ తో ఒక సినిమా చేయాలనుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పుడు ఆ సినిమాను పట్టాలెక్కించి పనిలో ఉన్నాడు. ఇక ఇది కాకుండా రామ్ చరణ్ తో కూడా మరో సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే చరణ్ కు కథ వినిపించడం, ఆయన ఓకే చెప్పడం కూడా జరిగిందట. అయితే చరణ్ తో సినిమా అనేసరికి.. అది బన్నీకి వినిపించిన కథనే అని టాక్ నడిచింది. అందుతున్న సమాచారం ప్రకారం.. చరణ్ కు గురూజీ చెప్పిన కథ బన్నీది కాదట. అది పూర్తిగా వేరని తెలుస్తోంది. ఇక బన్నీకి చెప్పిన కథను త్రివిక్రమ్.. ఎన్టీఆర్ కు చెప్పడానికి రెడీ అయ్యినట్లు- తెలుస్తోంది. అట్లీ- సినిమా తరువాత అయినా త్రివిక్రమ్ సినిమాకు బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా అనే నమ్మకం లేదు. దీంతో బన్నీతో సినిమాను క్యాన్సిల్ చేసుకొని ఆ కథను ఎన్టీఆర్ తో చేయాలని చూస్తున్నాడని టాక్. మైథలాజికల్ జోనర్ కాబట్టి.. ఎన్టీఆర్ బాగా సెట్ అవుతాడని, ఈ కథకు ఎన్టీఆర్ కూడా ఓకే చెప్పేలా ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబోలో అరవింద సమేత లాంటి హిట్ పడింది. ఇప్పుడు ఈ కాంబో రిపీట్ అవుతుంది. ఈ ఏడాదిలోనే గురూజీ.. వెంకటేష్ మూవీని పట్టాలెక్కిస్తాడు. అది వచ్చే ఏడాదికి రిలీజ్ అవుతుంది. దీని తరువాత చరణ్ మూవీ. ఒకవేళ చరణ్ కనుక బిజీగా ఉంటే.. ఎన్టీఆర్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నాడట త్రివిక్రమ్. ఇంకోపక్క ఎన్టీఆర్ .. వార్ 2 ను ముగించి ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా కూడా వచ్చే ఏడాదిలోపు పూర్తి అవుతుంది. ఎన్టీఆర్ కనుక గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. వచ్చే ఏడాదిలోనే ఈ సినిమా పట్టాలెక్కేస్తోంది. మరి ఎన్టీఆర్- త్రివిక్రమ్ కాంబో రిపీట్ అవుతుందో లేదో చూడాలి.

# ఉస్తాద్ రెగ్యులర్ షూటింగ్

ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రం డబ్బింగ్ పనులు ముగించారు పవన్ కల్యాణ్. ఇప్పుడు ఆయన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ మంగళవారం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో మొదలైంది. పవన్‌కల్యాణ్‌తో పాటు- ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. నెల రోజుల పాటు ఈ షెడ్యూల్ సాగనుంది. ఈ చిత్రంలో పవన్‌కు జోడీగా శ్రీలీల నటిస్తున్నారు. గతంలో పవన్‌కల్యాణ్‌తో 'గబ్బర్‌సింగ్' లాంటి బ్లాక్‌బస్టర్‌ను తెరకెక్కించిన హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: అయనంక బోస్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది. పవన్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది. పవన్ కళ్యాణ్‌తో పాటు- సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్-, లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు.



# కీర్తి సురేష్ మాల్దీవుల డైరీస్..

## భర్తతో రొమాంటిక్ వెకేషన్!

ప్రముఖ నటి కీర్తి సురేష్ ప్రస్తుతం తన భర్త ఆంటోనీ తట్టిల్‌తో కలిసి మాల్దీవుల్లో విహారయాత్రను ఆస్వాదిస్తున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన అందమైన చిత్రాలను, వీడియోలను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో అభిమానులతో పంచుకున్నారు. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

మొదటగా, తెల్లటి దుస్తులు, పెద్ద టోపీ ధరించిన తన సెల్ఫీతో కీర్తి ఈ పోస్ట్‌ను ప్రారంభించారు. అనంతరం, వారు బస చేసిన రిసార్ట్‌లో షికారు చేస్తున్న చిన్న వీడియోను కూడా పంచుకున్నారు. అందమైన ప్రకృతి నేపథ్యంలో భర్త ఆంటోనీతో దిగిన ఓ చూడచక్కని జంట ఫోటోను కూడా ఆమె పోస్ట్ చేశారు. ఈ వెకేషన్‌లో కీర్తి చాలా రిలాక్స్, స్టైలిష్ లుక్స్‌లో కనిపించారు.భర్తతో కలిసి టేబుల్ టెన్నిస్ ఆడటం, బీచ్‌లో నడవడం, సముద్ర తీరాన సేదతీరడం వంటి ఆనందకరమైన క్షణాలను కీర్తి అభిమానులతో పంచుకున్నారు. మాల్దీవుల్లో వారు రుచి చూసిన నోరూరించే ఆహార పదార్థాల ఫోటోలను కూడా ఈ పోస్టులో చేర్చారు. చివరగా, మేకప్ వేయించుకుంటున్న ఒక సరదా క్లిప్‌ను కూడా ఆమె అప్‌లోడ్ చేసి, అది "పర్వాలేదు" అని సరదాగా వ్యాఖ్యానించారు. "మానసికంగా మాల్దీవుల్లో, శారీరకంగా ఇక్కడే (చివరి వరకు చూడండి)" అనే క్యాప్షన్‌ను ఈ పోస్టుకు జోడించారు.గత ఏడాది డిసెంబర్‌లో కీర్తి సురేష్, ఆంటోనీ తట్టిల్‌ల వివాహం జరిగిన విషయం తెలిసిందే. ఇక సినిమాల విషయానికొస్తే, కీర్తి సురేష్ త్వరలో "రివాల్వర్ రీటా" అనే మహిళా ప్రాధాన్య కామెడీ చిత్రంలో ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. కె. చంద్రు దర్శకత్వం వహిస్తున్న ఈ తమిళ చిత్రంలో రాధికా శరత్‌కుమార్, రెడ్డిన్ కింగ్‌స్లే తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ప్యాషన్ స్టూడియోస్, ది రూట్ పతాకాలపై సుధన్ సుందరం, జగదీష్ పళనిసామి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, సీన్ రోల్డాన్ సంగీతం అందిస్తున్నారు.



# ఇది ట్రైలర్ కాదు బ్యాంగర్

## : ఊహించని మిస్టరీలో 'తమ్ముడు'

యువ హీరో నితిన్ ఈసారి మరో డిఫరెంట్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. వకీల్ సాబ్ దర్శకుడు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తమ్ముడు సినిమా టీజర్ నుంచే పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇక దిల్ రాజు నిర్మాణంలో రూపొందుతున్న ఈ సినిమాలో సీనియర్ నటి లయ కూడా ఒక ప్రత్యేకమైన పాత్రలో కనిపించబోతోంది. ఆమె హీరో నితిన్ కు అక్క పాత్రలో కనిపించబోతోంది. ఇక సినిమాకు సంబంధించిన కథ ఎలా ఉండబోతోంది అది అనే విషయంలో రకరకాల గాల్సిప్స్ వినపడగా. ఇప్పుడు ట్రైలర్ తరహాలో కొత్త ట్రెండ్ ను సెట్ చేస్తూ బ్యాంగర్ పేరుతో వీడియో రిలీజ్ చేశారు. సినిమా కాన్సెప్ట్ పై ఒక క్లారిటీ అయితే ఇచ్చారు. సినిమాలో ఇప్పటివరకు చూడని ఒక సరికొత్త కాన్సెప్ట్ హైలెట్ కాబోతున్నట్లు తెలుస్తోంది. అక్క ఇచ్చిన మాట కోసం తమ్ముడు ఏం చేశాడు అలాగే ఇచ్చిన మాట ప్రాణం కంటే విలువైంది అనే అంశాన్ని ఇందులో హైలెట్ చేసినట్లుగా అర్థమవుతుంది.



# దర్శకుడు ఎంఎస్ రవికుమార్ చౌదరి హఠాన్మరణం

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి గుండెపోటుతో కన్నుమూశారు. ఇంట్లో అస్వస్థతకు గురికావడంతో వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతడు గుండెపోటు-తో చనిపోయాడని డాక్టర్లు తెలిపారు. యజ్ఞం సినిమాకు దర్శకత్వం వహించి సినీ రంగంలోకి ప్రవేశించాడు. బాలకృష్ణ నటించిన వీరభద్ర సినిమాకు దర్శకుడిగా పని చేశారు. సౌఖ్యం, ఆటాడిస్తా, ఎం పిల్లో ఎం పిల్లడో, 'పిల్లా నువ్వు లేని జీవితం', 'తిరగబడరా స్వామి' అనే సినిమాలకు దర్శకత్వం వహించారు.




------

# నవ్విస్తూనే ఆలోచింపజేసేలా 'సితారే జమీన్ పర్' తెలుగు ట్రైలర్..

బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్షనిస్ట్ ఆమిర్ ఖాన్ నుంచి వస్తున్న చిత్రం 'సితారే జమీన్ పర్'. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ ను బట్టి ఒక హృద్యమైన, భావోద్వేగభరితమైన స్పోర్ట్స్ డ్రామాగా సినిమా ఉండబోతోందని స్పష్టం చేస్తోంది. ఆర్.ఎస్. ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్ర పోషిస్తుండగా, జెనీలియా దేశ్‌ముఖ్, డాలీ అహ్లువాలియా, గుర్ పాల్ సింగ్, బ్రిజేంద్ర కాలా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు రానుంది.ట్రైలర్‌లో ఆమిర్ ఖాన్.. గుల్షన్ అనే సమస్యలతో సతమతమయ్యే, కోపిష్టి వ్యక్తిగా కనిపిస్తారు. చట్టంతో కొన్ని చిక్కుల్లో పడటంతో, మానసిక వికలాంగులైన యువకులతో కూడిన ఒక బాస్కెట్‌బాల్ జట్టుకు కోచ్‌గా పనిచేయాల్సిన పరిస్థితి అతనికి ఎదురవుతుంది. ట్రైలర్‌లో చూపిన దాని ప్రకారం గుల్షన్ మొదట్లో ఆ యువకులను పాగల్ (పిచ్చివాళ్లు) అంటూ చులకనగా మాట్లాడతాడు. వారి పట్ల ఎలాంటి సానుభూతి, అవగాహన లేని వ్యక్తిగా ప్రవర్తిస్తాడు. అయితే, కథనం ముందుకు సాగే కొద్దీ గుల్షన్ ప్రవర్తనలో మార్పు వస్తుందని ట్రైలర్ సూచిస్తోంది.గతంలో ఆమిర్ ఖాన్ నటించిన 'తారే జమీన్ పర్' వంటి సామాజిక స్పృహ ఉన్న చిత్రాల తరహాలోనే, ఈ సినిమా కూడా హాస్యం, డ్రామా, బలమైన సందేశాన్ని సున్నితత్వంతో, వాస్తవికతతో మిళితం చేసిందనిపిస్తోంది. సినిమాలో జెనీలియా దేశ్‌ముఖ్, ఆమిర్ ఖాన్ సరసన నాయికగా నటిస్తున్నారు. ఇది కథలోని పాత్రల మధ్య సంబంధాలకు మరో కోణాన్ని జోడించనుంది.ఈ చిత్రం స్పానిష్ సినిమా 'ఛాంపియన్స్' ఆధారంగా తెరకెక్కిందని ప్రచారం జరుగుతున్నప్పటికీ, భారతీయ నేపథ్యానికి, మనసును హత్తుకునే భావోద్వేగాలకు ప్రాధాన్యతనిస్తూ, అందరికీ మరో అవకాశం ఇవ్వాలనే అంశాన్ని స్పృశిస్తున్నట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నెల 20న థియేటర్లలో విడుదల కానున్న 'సితారే జమీన్ పర్', ప్రేక్షకులకు ఒక మంచి సినిమాటిక్ అనుభూతిని అందిస్తుందని చిత్ర వర్గాలు ఆశిస్తున్నాయి.



# లేడీ డాన్‌గా అనుష్క



కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్వకత్వంలో రాబోయే 'ఖైదీ 2' పట్టాలెక్కడానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుందట. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా ఉంటాయి. అయితే ఖైదీ 2 చిత్రంలో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దించుతున్నట్లు- సమాచారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటు-ంది. పాత్ర రగ్గడ్‌గా..రఫ్‌గా ఉంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. అందుకోసం అనుష్క అదనంగా కష్టపడాల్సి ఉంటు-ంది. లోకేష్ డెన్‌లోకి ప్రవేశిస్తే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసుకుంటుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613